VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 1
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శనివారం 3 మే 2025

# జయహో.. అమరావతి

## అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి'.. ప్రధాని మోడీ








**అమరావతి,కలంకౌంటర్ :** అమరావతి అంటే కేవలం ఒక నగరం కాదు.. అమరావతి అంటే ఒక శక్తి.. ఆంధ్రప్రదేశ్ను అధునాతన ఆంధ్రప్రదేశ్గా ఇది మారుస్తుంది అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ఇంద్రుడి రాజధాని అమరావతి అని మనకు తెలుసు.. ఇప్పుడు అమరావతి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా నిలిచింది. ఇది యాదృచ్ఛికం కాదు. ఇది స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి శుభసూచకం.. అమరావతి స్వర్ణాంధ్ర విజన్ కు శక్తిని ఇస్తుందన్నారు. తల్లి దుర్గ భవాని.. కొలువైన పుణ్యభూమిలో మీ అందరినీ కలవటం నాకు ఆనందంగా ఉందని.. మోడీ తెలుగులో తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. తాను ఇప్పుడు అమరావతి పుణ్యభూమిపై నిలబడి ఉన్నానని అన్నారు. ఒక స్వప్నం సాకారం కాబోతుందని నరేంద్ర మోడీ తెలిపారు. ఇక్కడ తనకు కనపడుతుంది ఒక నగరమే కాదు.. ఒక కల సాకారం అవుతుందన్న భావన కలుగుతుందన్నారు. అమరావతి అంటే సంప్రదాయం , పురోగతి అని అన్నారు. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు కాదని వికాసిత్ భారతకు పునాది వేస్తుందన్నారు. అమరావతి ఇంద్రలో ఒక రాజధాని పేరు అని అన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఇది శుభసంకేతం అని పీఎం మోడీ తెలిపారు. అమరావతి నిర్మాణం స్వర్ణాంధ్ర నిర్మాణానికి బీజం వేస్తుంది పేర్కొన్నారు. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్న, త్వరగా పూర్తి చేయాలన్న చంద్రబాబుకే సాధ్యం అన్నారు. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు ఉంటుందన్నారు. ఐటీ, ఎఇ సహా అన్ని రంగాలకు అమరావతి గమ్యస్థానాంలో మారుతుంది అన్నారు. హరిత శక్తి స్వచ్ఛ పరిశ్రమలు, విద్యా వైద్య కేంద్రాలుగా అమరావతి మారుతుందన్నారు. అమరావతిలో మౌలిక పనుల కల్పనకు కేంద్రం సహకారం ఉంటుందన్నారు. తాను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాదులో ఐటి ఎలా అభివృద్ధి చేశారు తెలిపారు. అధికారులను పంపించి హైదరాబాద్ ఐటీ అభివృద్ధి పై అధ్యయనం చేశామన్నారు.

**జూన్ 21న మళ్లీ వస్తా.. దేశమంతా ఏపీ గురించి మాట్లాడుకునేలా చేద్దాం : ప్రధాని మోడీ..** అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం.. సభా వేదికపై ప్రసంగించారు ప్రధాని నరేంద్రమోడీ. జూన్ 21న మళ్లీ ఏపీకి వస్తానన్న ఆయన ఆ రోజున యావత్ ప్రపంచం మనవైపు చూసి మాట్లాడుకునేలా చేయాలన్నారు. జూన్ 21న జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఇంకా 50 రోజులు ఉందని, ఈ 50 రోజుల్లో ఏపీలోని ప్రతి ఊరు, గ్రామం, వీధి, ఇంటిలో యోగాని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అది సాధ్యమవుతుందని తాను నమ్ముతున్నానని, ఈ ఘనతను సాధిస్తామని తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించే యోగా దినోత్సవానికి తాను కచ్చితంగా

- 4లో









## అమరావతి కేవలం నగరమే కాదు - ఐదు కోట్లమంది సెంటిమెంట్: సీఎం చంద్రబాబు

### గత ఐదేళ్లు రాజధాని నిర్మాణ పనులు నిలిచిపోయాయి - మళ్లీ మోదీ చేతులమీదుగానే పనుల పునఃప్రారంభమన్న సీఎం చంద్రబాబు



**అమరావతి,కలంకౌంటర్ :** ఇవాళ ఏపీ చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో నరేంద్ర మోదీయే అమరావతి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. గత ఐదేళ్లు రాజధాని నిర్మాణ పనులు నిలిచిపోయాయని చెప్పారు. మళ్లీ మోదీ చేతులమీదుగానే పనుల పునఃప్రారంభం కానున్నాయని తెలిపారు. గతంలో ప్రధానిని ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదకరంగా ఉండేవారన్నారు. వెలగపూడిలో ఏర్పాటు చేసిన అమరావతి పునర్నిర్మాణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల మోదీని కలిసినప్పుడు ఆయన చాలా గంభీరంగా ఉన్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. పహల్గాంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధలో ఉన్నారని చెప్పారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మోదీకి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు వివరించారు. వందేమాతరం భారత్‌మాతాకి జై అంటూ సీఎం నినాదాలు చేశారు. ప్రజలతోనూ వందేమాతరం, భారత్‌మాతాకి జై అని చంద్రబాబు నినాదాలు చేయించారు. సరైన సమయంలో సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు పదో స్థానంలో భారత ఆర్థిక వ్యవస్థ. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక

- 4లో


## 'రాజధాని అమరావతి పనులు రీస్టార్ట్ - ప్రధాని మోదీ చేతుల మీదుగా 2.0 ఆవిష్కృతం'

### 'రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభించిన ప్రధాని మోదీ - మొత్తం 18 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు'


**అమరావతి,కలంకౌంటర్ :** 'రాష్ట్ర చరిత్రలో మరో మహోన్నత ఘట్టం ఆవిష్కృతమైంది. ఆంధ్రుల ఆశలకు, ఆకాంక్షలకు కేంద్రమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పునః ప్రారంభ సభలో హైకోర్టు, అసెంబ్లీ భవనం, సచివాలయ, హెచ్?ఓడి టవర్?ల నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. రూ.49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేసి పైలాన్ ఆవిష్కరించారు. మొత్తం 57,962 కోట్లు విలువ గల 94 అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం ఇచ్చారు. అమరావతిలో రూ.49,040 కోట్లతో

- 2లో

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON INSTAGRAM FACEBOOK



## గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిద్దాం - మేయర్ డాక్టర్ శిరీష

● భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం - కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి,కలంకౌంటర్ :** ఎంతో ప్రాశస్త్యం కలిగిన తిరుపతి తాతయ్యగుంట గంగ జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ఈ నెల ఆరు నుండి జరగనున్న గంగమ్మ జాతర నేపథ్యంలో గురువారం ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లను మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ, తుడా, ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉందని అన్నారు. అటువంటి జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అందరు తమవంతు కృషి చేయాలని అన్నారు. గంగమ్మ ను ముఖ్యమంత్రులు, పెద్ద పెద్ద అధికారులు దర్శించుకుని సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని అన్నారు. ఈ యేడు కూడా అందరు కలిసి కట్టుగా జాతరను ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ జాతర వైశిష్ట్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అధికారి, సిబ్బంది అన్ని ఏర్పాట్లు పక్కగా చేసేందుకు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా భక్తులకు అవసరమైన త్రాగునీరు, పారిశుద్ధ్యం పై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. నగరపాలక సంస్థ, తుడా, టిటిడి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించి పక్కగా చేయాలని అన్నారు. భక్తులకు మరుగుదొడ్లు, క్యూ లైన్లు ఉండేలా చూడాలని అన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆలయ ఈ.వో.జయకుమార్, నగరపాలక సంస్థ, తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, మునిసిపల్ ఇంజినీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, టిటిడి, తుడా, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అమరావతికి అర్తమూరు నుండి తరలి వెళ్లిన దేశం శ్రేణులు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** అమరావతి పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి బంటుమిల్లి ప్రాంతం నుండి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సారాజ్యంలో టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. అర్తమూరు గ్రామం నుండి డి సీ చైర్మన్ బొర్రా కాశి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు టిడిపి శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ కార్యక్రమానికి డిసి చైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వరరావు జండా ఊపి ప్రారంభించారు.

## కర్లపాలెం మండలం జడ్ పి హెచ్ ఎస్ చింతాయపాలెం హై స్కూల్ నందు (2003-2008) బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** చిన్ననాటి పూర్వ జ్ఞాపకాల స్మృతులను నెమర వేసుకున్నారు. స్నేహ భావంతో అందరితో ఆత్మీయతగా కలిసి జీవించాలని తెలియజేశారు.నేటి విద్యార్థులను ఉద్దేశించి అట్టడుగు దిగువ స్థాయి నుంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలంటే చదువు వల్లే సాధ్యమవుతుందని విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థి స్థాయి నుంచి ఉన్నతమైన విలువలతో జీవించాలని కోరారు.ఉన్నతమైన ఆలోచనలు చేయాలని మరియు కష్టపడి మనస్తత్వాన్ని కలిగి ఉండాలని ప్రతి విషయాన్ని పాజిటివ్గా తీసుకోవాలని.తల్లిదండ్రులను, గురువులను సమాజాన్ని ప్రేమించాలని అంకితభావంతో జీవించాలని కోరారు.ప్రలోభాలకు లొంగకూడదని వాటిని నియంత్రించుకునే శక్తిని పొందాలని తెలియజేశారు. 230 మంది విద్యార్థులకు ఫ్యాడ్లు, 3 పుస్తకాలుపెట్టుకునే ర్యాక్స్, 5 గ్రీన్ బోర్డులు అందించారు.ఆర్థికంగా వెనకబడి ఉన్న విద్యార్థులకు అండగా చదువులో ముందుకెళ్లడానికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.













# హిందీలో ప్రసంగించిన చంద్రబాబు

**అమరావతి,కలంకౌంటర్ :** అమరావతి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తున్న ఈ రోజు చరిత్రలో నిలిచిపోయే రోజు అని సి ఎం చంద్రబాబు అన్నారు. గతంలో మోదీతో భేటీ ఆహ్లాదకరంగా ఉండేదని, ఇటీవల అమరావతికి రావాలని పిలవడానికి వెళ్లినప్పుడు ఆయన గంభీరంగా ఉన్నారని తెలిపారు. దానికి కారణం పహల్గామ్ ఉగ్రదాడి అని చెప్పారు. ఉగ్రవాదంపై పోరాటానికి ప్రధాని తీసుకొనే ఏ నిర్ణయానికైనా రాష్ట్రం తరఫున అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా సి ఎం హిందీలో ప్రసంగించారు.

**చంద్రబాబు విజనరీతో అద్భుత నగరంగా అమరావతి - పవన్ కళ్యాణ్ ..** సి ఎం చంద్రబాబు విజనరీ, దక్షతతో అద్భుతమైన అమరావతి నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సి ఎం పవన్ అన్నారు. గతంలో రాళ్లురప్పల్లో మహానగరాన్ని చూసి హైదరాబాద్ లో సైబర్ సిటీని నిర్మించారని కొనియాడారు. అమరావతి నిర్మాణం పూర్తైతే భవిష్యత్తులో రాష్ట్ర విద్యార్థులు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వెళ్లరని చెప్పారు. కాగా, పవన్ ప్రసంగం అయిపోయిన తర్వాత ప్రధాని మోదీ ఆయన్ను పిలిచి చాక్లెట్ ఇచ్చారు. దీంతో వేదికపై నవ్వులు విరిశాయి.

# అమరావతి అన్ స్టాపబుల్!

● నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం ● రాష్ట్ర మంత్రి లోకేష్



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో 2019-24 నడుమ విధ్వంస పాలన నడిచింది, చంద్రబాబు పై వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపాలని చూశారు, ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం గడిపేసారని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... 8 ఏళ్ల పిల్లాడి దగ్గర నుండి 80 ఏళ్ళ వృద్ధుల వరకూ జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు అనాడు రైతులకు సంకెళ్లు వేసారు, అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. 1631 రోజుల పాటు అమరావతి ఉద్యమం కొనసాగింది. 270 మంది రైతులు చనిపోయారు. 3 వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు... జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని నమో. ఆయన శంకుస్థాపన చేసిన దానిని ఆపే దమ్ము ఎవడికీ లేదు. 1631 రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం!..** పాకిస్థాన్ గీత దాటింది%ౌ% అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు, వంద పాకిస్థాన్లు వచ్చినా భారతదేశం నేల పై మొలిచిన గడ్డి కూడా పీకలేరు. వంద పాకిస్తాన్లకు సమాధానం చెప్పే ఒక మిసైల్ మన దగ్గర ఉంది. ఆ మిసైల్ పేరు నరేంద్ర మోదీ. సింహం ముందు ఆటలు ఆడకూడదు. మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం. పాకిస్థాన్ ఆర్మీ లో పనిచేసే వారు సెలవు పెట్టి పారిపోతున్నారు, కొంత మంది రాజీనామా చేస్తున్నారు...దటీజ్ నరేంద్ర మోదీ. నమో కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. పాకిస్థాన్‌కు ధీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలుస్తుంది.పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుంది.

**కులగణన సంచలనాత్మక నిర్ణయం..** కేంద్రం కుల గణన చేయాలని తీసుకున్ నిర్ణయం ఒక సంచలనం. ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై మోడీ జీ ధైర్యంగా నిర్ణయం తీసుకుని చరిత్రను తిరిగి రాశారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధతకు లోబడి మోడీ జీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూపుతుంది.

**జెట్ స్పీడ్ తో అభివృద్ధి వికేంద్రీకరణ..** ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక మనకు తిరుగులేదు, అమరావతి అన్స్టాపబుల్. అభివృద్ధి వికేంద్రీకరణ జెట్ స్పీడ్ తో జరగబోతుంది. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, భోగాపురం ఎయిర్పోర్ట్, ప్రకాశం జిల్లా లో సిబిజి ప్లాంట్స్ ...ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అందిస్తున్నారు. మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేసారు. ఎక్కడి నుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి. చంద్రబాబు కి సంక్షోభాలు కొత్త కాదు. ఒక పక్క సంక్షేమం - మరో పక్క అభివృద్ధి చేసి చూపించారు. అందరూ ఆమోదం తెలిపిన తరువాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు. రైతుల త్యాగంతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేసాం. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమైబైల్ హబ్ గా తయారు చేసాం, గోదావరి జిల్లాల్లో ఆక్వా ను ప్రోత్సహించాం, ఉత్తరాంధ్రలో ఫార్మా, ఐటీ కంపెనీలను తీసుకొచ్చాం.

**ఇప్పుడు ఎపిలో డబుల్ ఇంజన్ సర్కార్..** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీకి ఆంధ్రప్రదేశ్ అన్నా, అమరావతి అన్నా ఎంతో ప్రేమ. ఇప్పుడు ఆయన ఢిల్లీ లో ఎంత బిజీగా ఉన్నారో మన అందరికీ తెలుసు. అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94 శాతం సీట్లు ఇచ్చారు . మన ప్రధాని నరేంద్ర మోదీజీ ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు. గతంలో విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసి గ్రీన్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు శంకుస్థాపన చేసారు. విశాఖ ఉక్కును కాపాడారు. ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. రెండూ పవర్ ఫుల్ ఇంజిన్లు. ఒక పక్క పవర్ ఫుల్ ఇంజిన్ నమో, మరో పక్క మన చంద్రబాబు గారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారు మన చంద్రబాబు, పవనన్న. ఇక మనకు తిరుగు లేదు.

**20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు..**ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే 8 లక్షల కోట్ల పెట్టుబడులు వాటి ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాం. 1,85,000 కోట్లు పెట్టుబడి, 57 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ విశాఖపట్నం రాబోతుంది. 1,36,000 కోట్లు పెట్టుబడి, 55 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెల్లార్ మిట్టల్ అనకాపల్లి కి రాబోతుంది. 97,000 కోట్లు పెట్టుబడి, 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బిపిసిఎల్ రామాయపట్నం కి రాబోతుంది. తిరుపతి జిల్లా కు ఎల్జీ ఎలక్ట్రానిక్స్, కర్నూలు, కడప, అనంతపురం కు రెన్యూవబుల్ ఎనర్జీ, ప్రకాశం కు రిలయన్స్ సిబిజి. ఉత్తరాంధ్ర కు ఫార్మా, ఐటి ఇలా అన్ని జిల్లాలను అభివృద్ధి చేయబోతున్నాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# తెలంగాణ మదర్సాల్లో బంగ్లాదేశీయులు : ఎంపీ రఘునందన్ రావు

**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణలో విచ్చలవిడిగా కొత్త మదర్సాలు పుట్టుకువస్తున్నాయని, వాటిలో ఎన్నింటికి అనుమతులు ఉన్నాయో వివరాలు చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తున్నానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఇవాళ బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన ఆయన మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న వాటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మదర్సాల్లో జరుగుతున్న చట్టవ్యతిరేక కార్యక్రమాలపైన నియంత్రణ ఎవరికి ఉందో అధికారులు ఎవరూ చెప్పడం లేదని అందుకే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు. త్వరలోనే గవర్నర్ ను ఆ తర్వాత కేంద్ర హోంశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం, సంగారెడ్డి-సదాశివపేట మధ్య హైవేపై ఉన్న మదర్సా విషయంలో తమకు అనుమానాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

**మదర్సాల్లో బంగ్లాదేశీయులు:** జిన్నారంలో మదర్సా విషయంలో కామన్ సిటిజన్ గా తాను చేసిన దర్యాప్తులో తెలంగాణే కాదు యావత్ దేశం ఆశ్చర్యపడే విషయాలు బయటపడ్డాయని రఘునందన్ రావు అన్నారు. జిన్నారం మదర్సాలో మొత్తం 70 మంది విద్యార్థులు చదువుతుంటే అందులో 65 మంది విద్యార్థులు బిహార్ రాష్ట్రంలోని కిషన్ గంజ్ జిల్లాకు చెందిన వారు ఉన్నారని, వీరికి చదువు చెప్పే ఉపాధ్యాయులు సైతం కిషన్ గంజ్ కు చెందిన వారేనని అన్నారు. జిన్నారం కేవలం చిన్న మండల కేంద్రం అని అలాంటి చోటకు ఎక్కడో బిహార్ కు చెందిన విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకోవాల్సి అవసరం ఏంటనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కిషన్ గంజ్ బంగ్లాదేశ్ కు బార్డర్ అని బంగ్లాదేశ్ కు చెందిన విద్యార్థులే అక్కడి నుంచి వచ్చి జిన్నారంలో శిక్షణ పొందుతున్నారనే అనుమానం తమకు ఉందన్నారు. బంగ్లాదేశ్ నుంచి కిషన్ గంజ్ లోకి అక్రమంగా వలసవచ్చిన వారు అక్కడున్న హిందువులను బెదిరిస్తూ బలవంతంగా వారి భూములు కొనుగోలు చేస్తూ ల్యాండ్ జిహాద్ కు పాల్పడుతున్నారని ఈ విషయం జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయన్నారు. జిన్నారంలో కోదండరామస్వామి దేవాలయానికి సంబంధించిన భూముల్లో మదర్సా ఎలా వచ్చిందో అధికారులు చెప్పాలన్నారు.జిన్నారం మదర్సా ఎపిసోడ్ లో తాను ఓ కామన్ సిటిజన్ గా ఎంక్వయిరీ చేస్తే అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని ఇక పోలీసులు దర్యాప్తు చేస్తే ఎలాంటి విషయాలు వెలుగు చూస్తాయోనన్నారు.

**247 మంది నేపాలీలకు ఆధార్ కార్డులు :** తన పార్లమెంట్ పరిధిలోని ఇస్నాపూర్ లోనే 247 మంది నేపాలీలకు ఆధార్ కార్డులు ఇచ్చారని కేంద్ర ప్రభుత్వం విదేశీయులను వెనక్కి పంపాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించి పంపించి వేయాలన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఎక్కడికక్కడ మీ చుట్టుపక్కల్లో ఉన్న మదర్సాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రధాని మోదీని సన్మానించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం

అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి హాజరైన ప్రధాని మోదీ స్టేజీపై ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధర్మవరానికి చెందిన శాలువాతో ఆయన్ను సన్మానించారు. అలాగే, అమరావతి మాస్టర్ ప్లాన్తో పాటు మోదీ ఫొటోతో ఉన్న ఫ్రేము ఆయనకు డిప్యూటీ సీఎం పవన్ తో కలిసి అందించారు.

**మోదీని మరోసారి ఏపీకి ఆహ్వానించిన చంద్రబాబు..** అమరావతి పర్యటనలో ఉన్న ప్రధాని మోదీని మరోసారి ఏపీ పర్యటనకు రావాలని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. జూన్ 21న విశాఖలో జరిగే యోగా డే వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఇందుకు మోదీ సానుకూలంగా స్పందించారు.

**మోదీ వేదిక సమీపంలో భారీ అగ్ని ప్రమాదం..** రాజధాని అమరావతి పునర్నిర్మాణ వేదికకు సమీపంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రధాని మోదీ పాల్గొన్న సభకు 5 కి.మీ దూరంలో మంటలు ఎగిసిపడ్డాయి. ఎల్అండ్ కంపెనీ పైపులకు నిప్పు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు.

**మోదీ, అమరావతి పేర్లు చరిత్రలో నిలిచిపోతాయి:** చంద్రబాబు ప్రధాని మోదీ, రాజధాని అమరావతి పేర్లు దేశ చరిత్రలో నిలిచిపోతాయని చంద్రబాబు అన్నారు. అమరావతి కేవలం నగరమే కాదు, 5 కోట్ల ప్రజల సెంటిమెంట్ అని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం అమరావతి అన్నారు. మోదీ సహకారంతో 'నా రాజధాని' అని గర్వంగా చెప్పుకునేలా, ప్రపంచం మెచ్చే నగరంగా తీర్చి దిద్దుతామన్నారు. హరిత నగరంతో పాటు 5 లక్షల మంది విద్యార్థులు చదువుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

## 'రాజధాని అమరావతి పనులు రీస్టార్ట్ - ప్రధాని మోదీ చేతుల మీదుగా 2.0 ఆవిష్కృతం'

(మొదటిపేజీ తరువాయి)

74 ప్రాజెక్టు పనులకు అదనంగా రూ.5028 కోట్లతో చేపట్టే తొమ్మిది ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.3680 కోట్లతో నిర్మాణం పూర్తైన 8 జాతీయ రహదారుల ప్రారంభించారు. మరో రూ.254 కోట్లతో నిర్మించిన మూడు రైల్వే ప్రాజెక్టులు జాతికి అంకితమిచ్చారు. రాజధానిలో కొత్తగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, న్యాయమూర్తుల నివాస సముదాయ భవనాల నిర్మాణం చేపట్టనున్నారు. విశాఖలో పీఎం ఏక్తా మాల్?ను ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

**ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుల వివరాలు :** రూ.1459 కోట్లతో నాగాయలంకలో క్షిపణి ప్రయోగ కేంద్రం, రూ.100 కోట్లతో విశాఖలో డీపీఐఐటీ చేపట్టే యూనిటీమాల్?కు, రూ.293 కోట్లతో గుంతకల్-వెస్ట్-మల్లప్ప గేట్ ఆర్యూబీ నిర్మాణం, 3,716 కోట్లతో ఆరు జాతీయ రహదారుల ప్రాజెక్టులు





అమరావతి రాజధాని పునః నిర్మాణ సభకు వెళ్లే సందర్భంగా శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తో కలిసి ఉండవల్లి గృహాలు దర్శించారు.

-ఒంగోలు,కలంకౌంటర్ :

# మహిళా పోలీసుల విధులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లాలో పని చేస్తున్న మహిళా పోలీసుల పని తీరును క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించేందుకు రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రత్యేకంగా మహిళా పోలీసు వెబ్ సైటు, గోడ పత్రికను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం, మహిళా పోలీసులు, సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి, వెబ్సైట్ పనితీరును వివరించి, వెబ్సైట్ సులువుగా వినియోగించేందుకు మహిళా పోలీసుల సందేహాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నివృత్తి చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న మహిళా పోలీసులు నిర్వహించే విధులు చాలా కీలకమైనవని, క్షేత్ర స్థాయిలో వారి విధులను పర్యవేక్షించేందుకు, ఉత్తమంగా పని చేసిన మహిళా పోలీసులను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా 'మహిళా పోలీసు వెబ్ సైట్ ను ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా మహిళా పోలీసుల కోసం వెబ్సైట్ను విజయనగరం జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వెబ్సైట్లో మహిళా పోలీసులు నిర్వహించే విధుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఏ మారుమూల ప్రాంతంలో మహిళా పోలీసులు పని చేసినా, వారి పనితీరును జిల్లా కేంద్రం నుండే వెబ్సైట్ ఆధారంగా పర్యవేక్షించే వెసులుబాటు ఉంటుందని జిల్లా ఎస్పీ అన్నారు. క్షేత్ర స్థాయిలో మహిళా పోలీసులు నిర్వహించే విధుల వివరాలను, సాధించిన లక్ష్యాలను వెబ్సైట్లో నమోదు చేసిన ఆధారంగా, వారి పని తీరును భేరీజు వేసి, ప్రోత్సహిస్తామన్నారు. ఇందుకుగాను మహిళా పోలీసులకు కొన్ని లక్ష్యాలను నిర్దేశించి, ఒక్కో తరహా విధి నిర్వహణకు, లక్ష్య సాధనలకు కొన్ని పాయింట్లును ఇవ్వడం జరిగిందన్నారు. మాసాంతరంలో వారు నిర్వర్తించిన విధులు, సాధించిన లక్ష్యాలు, పాయింట్లు ఆధారంగా మొదటి స్థానంలో నిలిచిన ఐదుగురిని జిల్లా కేంద్రానికి పిలిపించి, అభినందించి, ప్రోత్సహిస్తామన్నారు. మహిళా పోలీసులు క్షేత్ర స్థాయిలో నిర్వర్తించే విధుల్లో సిసి కెమెరాల ఏర్పాటు, అనుమానస్పద వ్యక్తులు, నేర చరిత కలిగిన వ్యక్తుల కదలికలపై నిఘా, అవగాహన సదస్సుల నిర్వహణ, మహిళలు, బాలల భద్రత, నేర నియంత్రణ, శక్తి యాప్ డౌన్లోడు, శక్తి ఎస్.ఓ.ఎస్. కాల్స్కు స్పందించడం, దర్యాప్తులో అధికారులకు సహకరించడం, నేరస్థల సంరక్షణ, ఫ్యామిలీ కౌన్సిలింగు, బాల కార్మిక, బాల్య వివాహాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అంశాలు క్షేత్రస్థాయిలో గుర్తించడం, ఒంటరి మహిళలు, వలస వ్యక్తుల సమాచార సేకరణ, అనుమానస్పద మరణాలు, రహదారి ప్రమాదాలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేస్తూ, వివరాలను వెబ్సైట్లో నమోదు చేయాల్సి ఉంటుందని మహిళా పోలీసులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, కమ్యూనికేషను ఇన్స్పెక్టరు శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

# 'రైతులు భూములే ఇవ్వలేదు - రాష్ట్రానికి భవిష్యత్తునిచ్చారు: పవన్‌కల్యాణ్'

**'ధర్మయుద్ధంలో రైతులు గెలిచారు - 34 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేశారు'**




**అమరావతి,కలంకౌంటర్ :** 'రాజధాని రైతులు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు శిరసు వంచి నమస్కారం చేస్తున్నానన్నారు. రాజధాని లేకుండా చేసే ప్రయత్నాలను రైతులు విజయవంతంగా తిప్పికొట్టారని చెప్పారు. దేశమే ఇల్లుగా, ప్రజలే కుటుంబంగా భావించే ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నామన్నారు.

**యావత్? రాష్ట్రానికి విశ్వాసం:** అమరావతి మహిళా రైతుల పోరాడిన సాహసం ఎవరూ మర్చిపోలేదని తెలిపారు. రైతులు భూములు మాత్రమే కాదు యావత్ రాష్ట్రానికి ఓ విశ్వాసాన్ని ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల అమరావతి పనులు, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిలో కీలకం అవుతాయని చెప్పారు. వచ్చే పెట్టుబడులతో ఇక్కడి యువత హైదారాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

యావత్? దేశానికి ఏపీ బాసట: కాశ్మీర్?లో ఉగ్రదాడిలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని తెలిపారు. దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడ్డాయని, అయినా ప్రధానమంత్రి అమరావతిపై ప్రేమతో సమయం తీసుకుని ఇక్కడకు వచ్చారని ఆయనకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ప్రధానికి యావత్ దేశ ప్రజల పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు బాసటగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రధానికి, దేశానికి, రాష్ట్రానికి కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. ప్రధాని మోదీ అండ, చంద్రబాబు ఆలోచనలతో అమరావతి సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుందని పవన్ అన్నారు. రాళ్లలో రప్పల్లో ఓ మహానగరాన్ని చూసి సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అలాగే అమరావతి కూడా అభివృద్ధి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

**ప్రధానికి శక్తినివ్వాలి:** పెహల్గాం ఉగ్రవాది దాడి తర్వాత దేశం మొత్తం యుద్ధం వైపు వెళ్తోందని గుండెల్లో ఎంతో బరువున్నా ప్రధాని అమరావతి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రదాడి బాధితుల ఆవేదనను ప్రత్యక్షంగా చూశానని, ఈ విషయంలో ప్రధాని మోదీకి మద్దతుగా ఉంటామని తెలిపారు. కనకదుర్గమ్మ ప్రధానికి శక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం రాష్ట్ర, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టిందని, ఇక్కడ సెక్షన్ 144 గుర్తుకొచ్చేలా చేశారని పవన్ దుయ్యబట్టారు.

**వారి సాహసం అందరికీ ఆదర్శం:** అమరావతికి కోసం జరిగిన ధర్మయుద్ధంలో రైతులు గెలిచారని వ్యాఖ్యానించారు. అమరావతి రైతులు ఐదేళ్లుగా నలిగిపోయారని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. ఆది శంకరాచార్య 1237వ జయంతి సందర్భంగా అమరావతి పునః ప్రారంభం జరగటం సంతోషంగా ఉందన్నారు. మహిళలు, దివ్యాంగుల మీద పోలీసు లాఠీలు పడ్డాయని, గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి మహిళల సాహసం, సహనం అందరికీ ఆదర్శమని వ్యాఖ్యానించారు.

# క్రైస్తవంలోకి మారిన రోజే.. ఎస్సీ హోదా కోల్పోతారు

- ఎస్సీ, ఎస్టీ చట్టం కింద వారు రక్షణ పొందలేరు
- ఏపీ హైకోర్టు కీలక తీర్పు
- ఓ పాస్టర్ ఫిర్యాదుతో నమోదైన కేసు కొట్టివేత

**అమరావతి,కలంకౌంటర్ :** షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వ్యక్తులు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సీ హోదాను కోల్పోతారని హైకోర్టు తేల్చిచెప్పింది. వారు ఎస్సీ, ఎస్టీ చట్టం నుంచి రక్షణ పొందలేరని స్పష్టంచేసింది. చర్చి పాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కింద పలువురిపై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పుపట్టింది. చట్టాన్ని దుర్వినియోగం చేసి తప్పుడు ఫిర్యాదు ఇచ్చారని ఆక్షేపించింది. పోలీసులు ఛార్జిషీట్ వేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడింది. కేసును కొట్టేసింది. న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ మేరకు ఇటీవల తీర్పు ఇచ్చారు. తనను కులం పేరుతో దూషించి, దాడి చేసి గాయపరిచారని ఉమ్మడి గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ 2021లో చందోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎ.రామిరెడ్డి మరో ఐదుగురిపై ఎస్సీ, ఎస్టీ చట్టంతోపాటు ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గుంటూరు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పెండింగ్‌లో ఉంది. కేసును కొట్టేయాలంటూ నిందితులు 2022లో హైకోర్టులో పిటిషన్ వేశారు. ఫిర్యాదులోనే పేర్కొన్నారు. తాజాగా జరిగిన విచారణలో పిటిషనర్ల తరఫు న్యాయవాది జేవీ ఫణిదత్ వాదనలు వినిపించారు. 'ఫిర్యాదుదారు పదేళ్లుగా పాస్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఫిర్యాదులోనే పేర్కొన్నారు. క్రైస్తవంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదు. రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్–1950 ప్రకారం హిందూమతాన్ని కాకుండా ఇతర మతాలను స్వీకరించినవారు ఎస్సీ హోదాను కోల్పోతారు. కులవ్యవస్థను క్రైస్తవం గుర్తించదని, ఆ మతాన్ని స్వీకరించిన వారికి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ ఉండదని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చింది. వీటిని పరిగణనలోకి తీసుకుని కేసును కొట్టేయండి' అని కోరారు. పాస్టర్ ఆనంద్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఫిర్యాదిదారుడు ఎస్సీ అని తహసీల్దార్ ధ్రువపత్రం ఇచ్చారని గుర్తుచేశారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి.. 'ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదుదారుడు రక్షణ పొందలేరు. నిందితులపై ఐపీసీ కింద నమోదు చేసిన సెక్షన్లు చెల్లుబాటు కావు' అని తీర్పులో పేర్కొన్నారు.

# 358 రకాలు అమ్మవారికి నైవేద్యం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక గాంధీ బొమ్మ శివాలయం సెంటర్ లో అయ్యప్ప స్వామి దేవస్థానం లో ప్రతిష్టా వార్షిక మహోత్సవాలు సందర్భంగా లలిత పరమేశ్వరి అమ్మవారికి 358 రకాల విశేష పిండి వంటలు, డ్రై ఫ్రూట్స్, పళ్ళు అమ్మవారికి నైవేద్యం పెట్టారు. భక్తులు శ్రీ లలితా పారాయణం చదివారు.



# మచిలీపట్నం నుంచి అమరావతి కి





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అమరావతి లో రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో జరిగే. పునః నిర్మాణ సభకు ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరయ్యే సభకు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు ఆద్వర్యంలో మచిలీపట్నం 45 వ డివిజన్ నుంచి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పీవీ ఫణి కుమార్,కూటమి నాయకులు.

# మజ్జిగ పంపిణీ




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఉదయపునడక మిత్రమండలి ,మహిళా విభాగం 5వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షులు జల్లు మురళి నాథ్, ట్రెజరర్ వేద లక్ష్మీ నరసింహ జోన్ ఛైర్మన్ కారుమూరి రాజేంద్ర ప్రసాద్ ,మహిళా విభాగ కార్యదర్శి విన్నకోట సంధ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకాశం కళాశాల ఫ్యాకల్టీకి పీహెచ్.డి డిగ్రీ



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కలవకురి మోహనరావుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్.డి డిగ్రీ మంజూరైంది. 2025 ఏప్రిల్ 18న ఆయనకు డిగ్రీ లభించింది. "క్లౌడ్ కంప్యూటింగ్ వాతావరణంలో డీప్ లెర్నింగ్ ఆధారితంగా వర్క్‌లోడ్ అంచనా, వనరుల కేటాయింపు నమూనాల పనితీరు మెరుగుదల" అనే అంశంపై క్లౌడ్ కంప్యూటింగ్, డీప్ లెర్నింగ్ రంగాల్లో పరిశోధన నిర్వహించారు. ఆయన పరిశోధనకు మార్గదర్శకుడిగా డా. బొబ్బా బసవేశ్వరరావు పని చేశారు. వైవా పరీక్షను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి డా. గీతాంజలి నిర్వహించారు. పరిశోధన ఫలితంగా నాలుగు అంతర్జాతీయ జర్నల్స్‌లో పత్రాలు ప్రచురితమయ్యాయి. కాలేజీ కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ, "శ్రమిస్తే సాధ్యమయ్యే లక్ష్యాలకు మోహనరావు బలమైన ఉదాహరణ. ఆయన నిబద్ధత యువ శాస్త్రవేత్తలకు ప్రేరణగా నిలుస్తుంది" అన్నారు. టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ పరిశోధనను ప్రోత్సహించే వాతావరణాన్ని అందించడమే కాక, ప్రతిభావంతుల అభివృద్ధికి పునాది వేస్తోంది. డా. మోహనరావు విజయం అందుకు నిదర్శనం" అన్నారు. ప్రిన్సిపల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, "ఈ విజయం కాలేజీ ఖ్యాతిని మరింత పెంచింది" అన్నారు. వైస్ ప్రిన్సిపల్ వి. హరి బాబు, "ఇది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఘనత" అన్నారు. డాక్టర్ మోహనరావు మాట్లాడుతూ, పరిశోధనలో మద్దతు అందించిన కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు డాక్టర్ మోహనరావును అభినందించారు.

# గోపు ఆధ్వర్యంలో అమరావతికి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక సుల్తాన్ నగరం నుండి తెలుగు రైతు అధ్యక్షులు గోపుసత్యనారాయణ, ఆధ్వర్యంలో కూటమి నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా, ఉత్సాహంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడి సభకు అమరావతి తరలి వెళ్లారు. మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కుంచె దుర్గాప్రసాద్ , క్లస్టర్ ఇంచార్జి కాగిత వెంకటేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి , తలారి సోమశేఖర్ , చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాల రావు అధ్యక్షతన అమరావతి పునఃనిర్మాణ శంకుస్థాపనకి వెళ్లే బస్సులకు జెండా ఊపి ' గోపు ' ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా 18 ప్రాజెక్టులకు అమరావతిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారని గోపు అన్నారు. నరేంద్ర మోడీ అమరావతి పునః నిర్మాణానికి 60 వేల కోట్ల రూపాయలను అమరావతి రాజధాని అభివృద్ధికి కేటాయించారని అన్నారు. స్వర్ణాంధ్ర వికసిత భారత్ సంకల్పానికి అమరావతి పునాది వంటిదన్నారు. ఒక గొప్ప స్వప్నం సాకారం అవుతోందన్నారు. దాదాపు 60 వేల కోట్ల రూపాయల పనులకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రజలు,అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు. పామర్తి లక్ష్మణ , వీరంకి ముని,కాగిత శ్రీరామ్, కోక్కు ఆంజనేయులు, నాంచారయ్య, లంకె హరికృష్ణ, చండిక పాండురంగరావు , రాజులపాటి సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# అసలెందుకు...

ఏ పక్షి కా పక్షి ఆ( స) శక్తుల మేర గూడల్లుకున్నట్లు,
ఏ మతానికామతం నియమాల పుస్తకాలు రాసుకొన్నాయి.
మనుషులంతా ఒక్కటే,
మనసులొక్కటి కాదు.
జీవనమంతా ఒక్కటే,
జీవితాలు వేరన్నట్లు
పుట్టిన ప్రదేశాలతో జీవితాలు పెనవేసుకొంటాయి.
నిష్ట, నియయం, ఆచరణలు
అల్లుకుపోతాయి.
అసలెందుకు.......
మాతో (లో) నీ మార్గం అల్లుకోవాలని కోరుకొంటావు.
అసలెందుకు.......
మీ టోపీల క్రింద మా సామ్రాజ్యాలు ఇమడాలని ఆరాటపడతావు.
అసలెందుకు.....
మీ కర్కశ పాదాల చెంత మా జీవితాలు నాశనం చేయాలనుకొంటావు.
అసలెందుకు.......
మీ ద్వేషపు కోరచూపుల నుండి తుపాకులు మొలవాలి?
అసలెందుకు......
మీ ఇరుకైన మనసులలో మా ప్రాంతాలను ఆక్రమించాలన్న కోరికలు ఎగిసిపడాలి?
మేం చెప్తున్నాం.....
ఎప్పుడు!
నీవు నీ మతాచరణ స్నానాలు నింపాదిగా చేస్తావో..
ఎప్పుడు!
అందరు మనుషులు ఒకే అడవిచెట్లుగా భావిస్తావో.
ఎప్పుడు!
దేశాలన్నీ ఒకే మాలకు గుచ్చిన రక రకాల పూలుగా ఆనందిస్తావో...
ఎప్పుడు!
మీ చూపులుప్రతి గుండె గుండెకు పూలగుత్తులు అందిస్తాయో...
అప్పుడే!
మీరూ... మేము... భాయి భాయి
దేశాలన్నీ ఒక్కటేనోయి..
స్వర్గమంటే ఇక్కడే నోయి.

**–గాదంశెట్టి. శ్రీనివాస్**

**ఉప్పుగుండూరు, ప్రకాశం జిల్లా.**

# ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమాలు దృశ్యాలు










(మొదటి పేజీ తరువాయి)

వస్తానని మరోసారి నొక్కి చెప్పారు. ఏపీలో కలలు కనేవారు తక్కువకాదు, వాటిని నిజం చేసేవారి సంఖ్య కూడా తక్కువ కాదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి వేగాన్ని ఇలాగే కొనసాగించాలని, మూడు సంవత్సరాల్లో అమరావతి నిర్మాణం పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో తాను ఊహించగలనని తెలిపారు. టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీకి అమరావతి కేరాఫ్ అడ్రస్గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో మీ భుజంతో పాటు నా భుజం కూడా కలిపి పనిచేస్తానని ప్రధాని మోడీ చెప్పారు. "మీ అందరి ఆశీర్వాదంతో ఈ కూటమి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నది" అని చివరిగా తెలుగులో ప్రసంగించి.. తన స్పీచ్ను వందేమాతరం అంటూ ముగించారు.'





(మొదటి పేజీ తరువాయి)

నిర్మూలనకు ప్రధాని కృషి చేస్తున్నారు. దేశాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారు. కులగణన చేయాలని మోదీ నిన్న నిర్ణయం తీసుకున్నారు. కులగణన చేయాలన్నది గొప్ప నిర్ణయం. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. – చంద్రబాబు, ముఖ్యమంత్రి కూటమిగా పోటీచేయడంతో 93 శాతం స్ట్రైక్‌రేట్‌తో విజయం సాధించాం. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను మోదీ సాయంతో గట్టెక్కిస్తున్నాం. కేంద్ర సాయంతో మరికొన్ని రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. గత ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలోకి తెస్తున్నాం. అమరావతి కేవలం నగరమే కాదు ఐదు కోట్లమంది సెంటిమెంట్. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు రాజధాని ప్రతిరూపం. 29,000ల మంది రైతులు 34,000ల ఎకరాలు రాజధానికి ఇచ్చారని' చంద్రబాబు తెలిపారు. అమరలింగేశ్వరస్వామి, కృష్ణానది, బౌద్ధ ఆరామాలకు నిలయం అమరావతి అని చంద్రబాబు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో రాజధాని రైతులు ఎన్నో బాధలు అనుభవించారని తెలిపారు. అమరావతి వంటి ఉద్యమాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. అమరావతి రైతులకు నా సెల్యూట్ అని అన్నారు. 2024లో ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పుతో రాజధాని మళ్లీ ఊపిరి పోసుకుందని చంద్రబాబు వెల్లడించారు "ఐదు కోట్లమంది గర్వంగా నా రాజధాని అని చెప్పుకొనేలా అమరావతి అభివృద్ధి. మోదీ సహకారంతో అమరావతిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. మూడేళ్ల తర్వాత రాజధాని ప్రారంభోత్సవానికి ప్రధాని రావాలి. ప్రపంచం మెచ్చే నగరంగా దీనిని తీర్చిదిద్దుతాం. భవిష్యత్ నగరంగా ఇది ఉంటుంది. ప్రపంచంలోని అన్ని నగరాలను అమరావతికి అనుసంధానం చేస్తాం. 5 లక్షలమంది విద్యార్థులు రాజధానిలో చదువుకునేలా చేస్తాం." – చంద్రబాబు, ముఖ్యమంత్రి భావితరాల భవిష్యత్?కు భరోసా ఇస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. విద్య, వైద్య కేంద్రంగా అమరావతిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రీన్ ఎనర్జీతో కాలుష్య రహితంగా రాజధాని అభివృద్ధి అని తెలిపారు. ఇప్పటికే అత్యుత్తమ విద్యాసంస్థలు ఇక్కడికి వచ్చాయన్నారు. బిట్స్‌పిలానీ, ఎక్స్‌ఎల్ఆర్ఐ వంటి మరిన్ని విద్యాసంస్థలు రాబోతున్నట్లు పేర్కొన్నారు. 2027 నాటికి పోలవరం పూర్తవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. 'అమరావతినే కాదు అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తాం. ఏపీలో నదుల అనుసంధానం పూర్తిచేస్తాం. భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చే ఏడాదికి పూర్తిచేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చినందుకు మోదీకి ధన్యవాదాలు. రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్ రాబోతున్నాయి. తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. కడపలో స్టీల్‌ప్లాంట్, రామాయపట్నంలో పోర్టు వస్తాయి. ఓర్వకల్లు నోడ్ డ్రోన్ హబ్‌గా మారుతోంది. సాంకేతికతను మోదీ అర్థం చేసుకున్నట్లు మరెవరూ అర్థం చేసుకోలేరు. జూన్ 21న విశాఖలో యోగా డేకు ప్రధానిని ఆహ్వానిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.











Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com